క్లుప్తంగా

దుబ్బాకలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

కమిషనర్ గణేశ్‌రెడ్డి



బోరు మోటార్‌కు మరమ్మతులు చేయిస్తున్న కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీలో చురుకుగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 4వ వార్డులో కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌తో కలిసి పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించారు. అలాగే వార్డులో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. బోరు మోటార్ చెడిపోవడంతో దగ్గరుండి మరమ్మతులు చేయించారు. పారిశుధ్య పనులపై ప్రత్యేకంగా సిబ్బందికి సూచనలు చేశారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా మహంకాళి ఆలయ వార్షికోత్సవం



అలంకరణలో అమ్మవారు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని మహంకాళి ఆలయ పంచమ వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి చాడనందబాలశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, చండీ హోమం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

వైద్య శిబిరం విజయవంతం



రోగులకు మందులు అందిస్తున్న ఎంపీడీఓ రాజిరెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 300 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, ఉపసర్పంచ్ నర్మెట మానసరంజిత్, గ్రామ పంచాయతీ సెక్రటరీ మమత, డాక్టర్లు మనోజ్, దివ్య, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, వైద్య సిబ్బంది గణేశ్‌రెడ్డి, ప్రకాశ్, వార్డు సభ్యుడు చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని బస్వాపూర్ గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. వార్షికోత్సవ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య, ఎస్ఎంసీ చైర్మన్ కుర్ర ఐలయ్య, హెచ్ఎం వేణు పాల్గొన్నారు.

ఆపదలో అండగా..



ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

దుబ్బాక: కష్టాల్లో ఉన్న బాధిత కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థికసాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. రాయపోల్ మండలం కేంద్రానికి చెందిన గూని ఆంజనేయులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 2004–05 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మృతుడి స్నేహితులు రూ.50వేలు బాధితుడి కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో స్నేహితులు రాజు, యాదగిరి, కనకయ్య, స్వామి, నవీన్, తదితరులున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. మగ్దుంపూర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేశ్‌గౌడ్, రంజిత్‌రెడ్డి, నర్సింలుగౌడ్, సిద్ధేశ్వర్‌గౌడ్, ఏఎన్ఎం పద్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని దౌల్తాబాద్ ఎంపీపీ గంగాధరి సంధ్య, సర్పంచ్ యాదగిరితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు వైకుంఠం, తదితరులున్నారు.

హుస్నాబాద్‌రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లకావత్ మానస, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నిఖిత, సర్పంచ్ తరాల లతశ్రీనివాస్, ఆరోగ్య విస్తరణాధికారి కె.సంపత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నంగునూరు(సిద్దిపేట): పరీక్షలు చేస్తున్న సిబ్బంది

వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పదోతరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత కోరారు. ఈ నెల 20వ తేదీన బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే వజ్రోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. 1947 సంవత్సరంలో స్థాపించిన పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు వజ్రోత్సవాలకు హాజరవుతుండడం గర్వకారణమన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని, చదువుకున్న బడి తమకు ఎంతో ఇచ్చిందని, పూర్వ విద్యార్థులు తమ సహకారం అందించి వజ్రోత్సవాల్లో భాగస్వాములు కావాలన్నారు. పూర్వ విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అలాగే ఇదే పాఠశాలలో 10వ తరగతి చదివిన కరీంనగర్ అదనపు కలెక్టర్ గాజుల శ్యాంప్రసాద్‌లాల్ తన తండ్రి రజనీశ్రీ జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో వజ్రోత్సవాల సందర్భంగా పాఠశాల ఆవరణలో పైలాన్ నిర్మిస్తున్నారని, ఈ పైలాన్‌ను మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయనున్నారని తెలిపారు. దీంతో పాటుగా పట్టణంలో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు, మున్సిపల్ దుకాణ సముదాయం, ఇండోర్ స్టేడియం, పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, టీటీసీ భవనాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నట్లు చైర్‌పర్సన్ ఆకుల రజిత తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్ శ్రీనివాస్, హెచ్ఎం బండారి మనీల, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కొత్తపల్లి అశోక్, వెంకటరమణారెడ్డి, భానుమూర్తి తదితరులు ఉన్నారు.

భద్రాద్రిలో ఉత్సవ విగ్రహాలకు పూజలు



భద్రాద్రిలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌తో గ్రామస్తులు

దుబ్బాక: రాయపోల్ మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవ ఉత్సవ విగ్రహాలకు మంగళవారం భద్రాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి జలాభిషేకాలు, అంచామృతాభిషేకాలతో పాటు ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమంలో భద్రాచలం ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సర్పంచ్ కరుణాకర్, ఏఎంసీ డైరెక్టర్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ జానకీరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సత్తయ్య, అర్చకులు వితాల నరసింహ రామశర్మ, నందగిరి శ్రీనివాసశర్మ, శ్యామ్‌శర్మ, శ్రీనాథ్‌శర్మ పాల్గొన్నారు.

కోహెడ తహసీల్దార్‌గా ఫైజాన్ అహ్మద్



ఫైజాన్ అహ్మద్‌ను సన్మానిస్తున్న డీటీ రాజిరెడ్డి

కోహెడ(హుస్నాబాద్): కోహెడ తహసీల్దార్‌గా ఫైజాన్ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు. ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ 2021 బ్యాచ్ ట్రైనింగ్ కలెక్టర్‌గా విధి నిర్వహణలో ఉన్నారు. ఆయన కోహెడ తహసీల్దార్‌గా మూడువారాల పాటు పూర్తిస్థాయి తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ఉన్న రాజిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం బాధ్యతలు అప్పజెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సీనియర్ సహాయకులు సురేందర్, ఆర్ఐ హరీశ్, సర్వేయర్ జైపాల్, లక్ష్మి, బాలకృష్ణ, హరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

మర్కూక్(గజ్వేల్): మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డిలు కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా వర్దరాజ్‌పూర్ గ్రామానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



జగదేవ్‌పూర్(గజ్వేల్): గొల్లపల్లి పాఠశాలలో..



సిద్దిపేటరూరల్: విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని గొల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు అశోక్, విజయలక్ష్మి, కవిత, పుష్పలత తదితరులున్నారు.

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట మండల పరిధిలోని ఆర్డీఎఫ్ మాటిండ్ల పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులై ఉత్సాహంగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

దుబ్బాకటౌన్: పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులను హెచ్ఎం గాజుల సక్కుబాయి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

కొండపాక(గజ్వేల్): కొండపాకలోని హైస్కూల్లో మంగళవారం స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులకు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురిరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, కనకయ్య, శైలజ, బాలమల్లయ్య, నిర్మల, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక: దుబ్బాక పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక నంబర్ 1 పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్ఎం రాజ్‌బాయి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంరెడ్డి, జనార్దన్, శివరాణి, సంతోషి, అనిల్‌కుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ అంజిరెడ్డి, తదితరులున్నారు.



దుబ్బాక: ఉపాధ్యాయులతో విద్యార్థులు



కొండపాక హైస్కూల్లో..

సైబర్ నేరాలపై అప్రమత్తత తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చేర్యాల(సిద్దిపేట): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని గురిజకుంట గ్రామంలో పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్న, ఇతరులకు అమ్ముతున్న వెంటనే 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8333998699కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుర్మ మమతరాంరెడ్డి, కళాబృందం సభ్యులు బాల్‌నర్సు, రాజు, రవీందర్, తిరుమల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వండి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి వేతనాలు అందించాలని కోరుతూ మంగళవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంప్రకాశ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకపోతే కుటుంబాలు ఎలా నడుస్తాయని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వేతనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, నవీన్, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత భవనాలు నిర్మించాలి



దీక్షలో మాట్లాడుతున్న వీరాచారి

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలముపై ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి వీరాచారి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో సమీకృత భవనాలు, మార్కెట్ యార్డుకు 10 ఎకరాల స్థలం కేటాయించాలని, అభివృద్ధిలో వెనకబడిందని నిరసిస్తూ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరు ఎల్లయ్య చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు బీజేపీ మండల నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అరకొర వసతుల మధ్య ప్రభుత్వ కార్యాలయాలను నెట్టుకొస్తున్నారని, సరైన వసతులు లేక అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. అదేవిధంగా మండలానికి రావడానికి కొన్నిగ్రామాల నుంచి రవాణా సదుపాయాలు సైతం అందుబాటులో లేవన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటైన మండలంలో ఎలాంటి వసతులు లేవని, స్థానిక ప్రజాప్రతినిధులు ఇకనైనా మండల అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు జన్ను నర్సయ్య, కార్యవర్గ సభ్యులు చేరాలు, నాయకులు కోయ్యడ కార్తీక్, భూక్య సుధాకర్‌నాయక్, జంగపల్లి శ్రీనివాస్, తిరుపతియాదవ్, గొట్టె మహేందర్, వినయ్‌కుమార్, హరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

మాత్రలతో టీబీని నివారించవచ్చు



అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎం తిరుపతమ్మ

వర్గల్(గజ్వేల్): క్రమబద్ధంగా మాత్రలు వేసుకోవడం ద్వారా టీబీ వ్యాధి నివారించుకోవచ్చని ఏఎన్ఎం తిరుపతమ్మ తెలిపారు. మంగళవారం వర్గల్‌లోని పలు కాలనీల్లో మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం పడడం టీబీ లక్షణాలుగా పేర్కొన్నారు. ఇలాంటి లక్షణాలు కనపడితే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా తెమడ పరీక్ష జరిపించుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ జరిగితే 6 నుంచి 8 నెలలు మాత్రలు వేసుకోవాలని వివరించారు. ఇవి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా ఇస్తారన్నారు.

పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

దుబ్బాకటౌన్: నేటి నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక పట్టణంలో 3 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 326 విద్యార్థులు, ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో 341 మంది, వాగ్దేవి కళాశాలలో 261 మంది విద్యార్థులు మొత్తం 928 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రంకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

హుస్నాబాద్: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, బాలుర జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సీఎస్‌లుగా నల్లా రాంచంద్రారెడ్డి, దేవస్వామి, అన్నపూర్ణలు వ్యవహరించనున్నారు. అలాగే డీఓలుగా రాజేశ్వర్‌రెడ్డి, వడ్డెపల్లి రాజమౌళి, సుమన్‌రాజ్, కల్యాణ్‌లు వ్యవహరించనున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మహార్యాలీని జయప్రదం చేయాలి**

చిన్నకోడూరు(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహార్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం చిన్నకోడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

◆ **రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**

కొమురవెల్లి(సిద్దిపేట): వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిముచ్చాలలో 2019 నుంచి 2022 సంవత్సరం వరకు బ్యాంక్ రుణం తీసుకొని సక్రమంగా చెల్లించిన 41 మహిళా సంఘాలకు రూ.4,58,178లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు సీఎం కేసీఆర్ అన్ని విధాల కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, గ్రామాఖ్య సంఘాల అధ్యక్షురాలు సంగీత, సభ్యులు పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం**

చేర్యాల(సిద్దిపేట): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందని నాలుగు మండలాల యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య అన్నారు. మంగళవారం చేర్యాల పట్టణానికి చెందిన పొన్నం పుష్పశ్రీనివాస్‌కు మంజూరైన రూ.60వేల విలువైన చెక్కును అందించారు.

◆ **భూంపల్లి మండలంలో..**

దుబ్బాకరూరల్: భూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన దాసరి బాబుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, కిషన్, సురేశ్, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

◆ **నేడు అక్కన్నపేట మండల సమావేశం**

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ తమ నివేదికలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు.

◆ **పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి**

మర్కూక్(గజ్వేల్): రైతులు పంటలకు మందు పిచికారీ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఏఓ నాగేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో జీవాగ్రో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పిచికారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన మందులు శరీరంపై పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్షణ దుస్తులు ధరించాలని, ముఖానికి మాస్కులు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవాలన్నారు. పిచికారీ సమయంలో నీరు తాగడం, తినడం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధి నార్సోత్తమ్‌రెడ్డి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ **చలివేంద్రం ప్రారంభం**

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలోని బస్‌షెల్టర్ వద్ద బీజేపీ నియోజకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి వీరాచారి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**

మద్దూరు(హుస్నాబాద్): గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ దొమ్మ బాలమణిబాలకృష్ణ అన్నారు. మంగళవారం దూల్మిట్ట కూటిగల్ గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. అలాగే గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు ఇసుక తరలింపుపై గ్రామస్తుల ఆధ్వర్యంలో తీర్మానం చేస్తామన్నారు. అంతకుముందు గ్రామ సమస్యలపై, అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేణుక, కార్యదర్శి అనిత, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

◆ **కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**

తొగుట(దుబ్బాక): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బాలవికాస సంస్థ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ ప్రసాద్ అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డెస్కులు, ఫ్యాన్లు, డస్ట్‌బిన్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నాటేందుకు 300ల పండ్ల మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ కో–ఆర్డినేటర్ లింగయ్య, సోలార్ ప్రాజెక్టు సైట్ ఇన్‌చార్జి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **పరామర్శ**

దుబ్బాకరూరల్: మండలంలోని చీకోడ్ గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర రెడ్డి హక్కుల సాధన సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మహైందర్‌రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రంలో మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, శివప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **రైతు కుటుంబానికి చేయూత**

తొగుట(దుబ్బాక): అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన రాంపురం గ్రామానికి చెందిన రైతు అప్పనపల్లి ఎల్లం కుటుంబాన్ని వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శేరుపల్లి అంజనేయులు బాధిత కుటుంబానికి రూ.8వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లచ్చోల్ల నర్సింలు, ప్రధాన కార్యదర్శి తోయేటి వెంకటేశ్, సభ్యులు పాల్గొన్నారు.

◆ **విద్యార్థులకు అంబలి పంపిణీ**

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని చెప్యాల ప్రాథమిక పాఠశాలలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో మంగళవారం విద్యార్థులకు రాగి అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులకు చలువదనాన్ని ఇచ్చే అంబలిని వేసవి విద్యాభ్యాసం ముగిసే వరకు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచపురం లక్ష్మీయాదగిరి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు తోట రేఖ, హెచ్ఎం కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు లోకేశ్వర్, చంద్రశేఖర శర్మ, మల్లేశం, చంద్రమౌళి, అంగన్‌వాడీ టీచర్లు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **బాధిత కుటుంబానికి ఆసరా**

దుబ్బాక: రాయపోల్ మండల పరిధిలోని సయ్యద్ గ్రామంలో నాజియా పఠాన్ దంపతుల పూరి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయి రోడ్డునపడ్డారు. విషయం తెలుసుకున్న ఇందూప్రియాల్ అంగన్‌వాడీ టీచర్ సుల్తానా ఉమర్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ మౌలానా, ఉపసర్పంచ్ బాబు, సామాజిక సేవకులు ఎండీ.ఉమర్, గ్రామస్తులు గౌస్, అబ్బాస్, అఫ్సర్, మహబూబ్ షాదుల్ పాల్గొన్నారు.

◆ **ఎల్ఓసీ అందజేత**

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన కొంగరి నారాయణ అనారోగ్యానికి గురికాగా ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1,50,000ల ఎల్ఓసీని ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ దుబ్బుడు దీపికవేణుగోపాల్‌రెడ్డి బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతురాజు లింగం, వార్డు సభ్యుడు గోపి పాల్గొన్నారు.

◆ **ఉత్తమ ఫలితాలు సాధించాలి**

గజ్వేల్: ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కవిత పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల హాస్టల్‌లో ఉండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు మంగళవారం విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నరాం రాములు చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాములు, ఎస్సీ, బీసీ హాస్టల్ వార్డెన్లు జ్యోతి, లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.